పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

- మున్సిపల్ కమిషనర్ మకరందు
- నగరంలో పర్యటన



అర్సపల్లిలో అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ మకరందు

నిజామాబాద్అర్బన్: ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ మంద మకరందు అన్నారు. నగరంలోని పలు డివిజన్లలో శుక్రవారం నగర మున్సిపల్ కమిషనర్ మంద మకరందు పర్యటించారు. అర్సపల్లిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో డ్రైడే–ఫ్రైడే ప్రోగ్రాంకు హాజరయ్యారు. ఇంటి ఆవరణల్లో నీరు నిల్వ ఉంచరాదని స్థానికులకు తెలియజేశారు. డెంగీ వచ్చిన వారి ఇంటిని, పరిసరాలను సందర్శించారు. ఆ ప్రాంతంలో జ్వర సర్వే చేయించారు. అనంతరం 40వ డివిజన్‌లోని ఒక ఓపెన్ ప్లేస్ విషయంలో వచ్చిన ఫిర్యాదుని పరిష్కరించేందుకు కమిషనర్ టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం నాందేవ్‌వాడలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. మార్కెట్ కమిటీలో తనిఖీలు చేపట్టారు. మున్సిపల్ అధికారులు ఉన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నిజామాబాద్ రూరల్: వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని హోమియోపతి వైద్యురాలు భువన తెలిపారు. నగరంలోని ఆలంబన వృద్ధాశ్రమంలో శుక్రవారం వృద్ధులకు హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయుష్ విభాగం జిల్లా ఇన్‌చార్జి నారాయణరావు హాజరయ్యారు. ఈసందర్భంగా వైద్య సిబ్బంది పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఆయుష్ కరపత్రాలు, పండ్లు పంపిణీ చేశారు. వృద్ధాశ్రమం చైర్మన్ రుక్మారెడ్డి, ఆయుష్ డీపీఎం వందనరెడ్డి, పురుషోత్తం, ఉమాప్రసాద్, భిక్షపతి, రమేష్, మహేష్, గంగాధర్, ప్రభాకర్ ఉన్నారు.


న్యాల్‌కల్‌లో..

న్యాల్‌కల్‌లో కంటి వైద్యశిబిరం

మోపాల్: మండలంలోని న్యాల్‌కల్‌లో శుక్రవారం గిరిజా అడ్వాన్స్‌డ్ ఐకేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రత్యేకాధికారి, తహసీల్దార్ రామేశ్వర్ హాజరై ప్రారంభించారు. కంటి వైద్యనిపుణులు రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. జీపీ కార్యదర్శి మల్లేష్, మాజీ సర్పంచ్ గంగాప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ సతీష్, వీడీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన ఉండాలి

పెర్కిట్: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరు అవగాహన ఉండాలని ఫైర్ స్టేషన్ అధి కారి మధుసూదన్‌రెడ్డి అన్నారు. పెర్కిట్‌లోగల కాంతి హైస్కూల్‌లో శుక్రవారం అగ్నిప్రమాద భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్లక్ష్యంగా పొగతాగడం, విద్యుత్ షార్ట్ స ర్క్యూట్, వంటగ్యాస్ లీకేజీల వల్ల ప్రమాదాలు జరుగుతాయన్నారు. ప్రమాద సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి అధిక ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్ర త్తలను వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఏవిధంగా ఆర్పాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి, లీడింగ్ ఫైర్ అధికారి సురేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపకశాఖ అధికారులు

జ్వర సర్వే పక్కాగా నిర్వహించాలి

రెంజల్(బోధన్): గ్రామాల్లో జర్వ సర్వేను పక్కాగా నిర్వహించాలని బోధన్ డీఎల్‌పీవో మధుకర్, ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించా రు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ ఇంటికి వెళ్లి జ్వర పీడితులను నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఓటర్ గుర్తింపు, పారిశుధ్య నిర్వహణ, ఎల్ఆర్ఎస్ సర్వేపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎంపీవో రఫీ అహ్మద్, రవి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

బోధన్‌టౌన్(బోధన్): వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పట్టణ సీఐ వీరయ్య సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరా దన్నారు. అనంతరం విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

26, 27న కృష్ణాష్టమి వేడుకలు

నిజామాబాద్‌రూరల్: నగరంలోని మురళీకృష్ణాలయంలో ఈనెల 26, 27 తేదీలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మచ్చ చంటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆలయంలో సోమవారం స్వామివారికి పంచామృతాభిషేకం, శ్రీమద్భగవద్గీత, విష్ణు సహస్రనామస్తోత్రం, డోలారోహణం, పల్లకీసేవ, భజన తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే భక్తులకు అన్నదానం ఏరాపటు చేసినట్లు తెలిపారు.

సంక్షిప్తం

విద్యార్థులకు క్రీడాదుస్తుల వితరణ



జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు శుక్రవారం క్రీడా దుస్తులను వితరణ చేశారు. గ్రామానికి చెందిన జాతీయస్థాయి వాలీబాల్ క్రీడాకారిణీ ప్రియాంక జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు ఆర్మూర్ సుజాత గంగాధర్ దుస్తులను అందజేశారు. హెచ్ఎం పురుషోత్తమాచారి, పీఈటీ యాదగిరి, సువర్ణ, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా బంధన్ బ్యాంక్ వార్షికోత్సవం



నిజామాబాద్‌రూరల్: నగరంలోని బంధన్ బ్యాంక్ 9వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిబ్బంది కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. సేర్ల దయానంద్, గురువారెడ్డి, మనిషా, సంతోష్, శ్రీకాంత్, మోబిన్‌ఖాన్, రహమాన్ ఉన్నారు.

'హాస్టల్స్‌లో కలెక్టర్ ఒక పూట బస చేయాలి'

నిజామాబాద్అర్బన్: ప్రభుత్వ రెసిడెన్షియల్, సంక్షేమ వసతి గృహాలలో కలెక్టర్లు ఒకరోజు రాత్రి పూట బస చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి నెలలో ఒకసారి జిల్లాలోని ఏదైనా రెసిడెన్షియల్ పాఠశాల, సంక్షేమ వసతి గృహాలలో రాత్రి బస చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. .

ప్రవక్తపై అనుచిత వాఖ్యలు సరికాదు



డిచ్‌పల్లి: మహమ్మద్ ప్రవక్త, ఆయన కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ముస్లింలు అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం వారు ర్యాలీగా తరలివెళ్లి డిచ్‌పల్లి సీఐ మల్లేష్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రవక్తపై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసిన మహారాష్ట్ర నాసిక్‌కు చెందిన రామగిరి మహరాజ్‌పై చర్యలు తీసుకోవాలన్నారు.

ఎంఈవో సన్మానం



మోపాల్: నిజామాబాద్ ఎంఈవోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సేవ్లాకు శుక్రవారం మోపాల్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మానించారు. నాయకులు ప్రేమ్‌లాల్ (యూటీఎఫ్), రవీందర్ నాయక్ (పీఆర్‌టీయూ), మంగారామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌ల పంపిణీ

ఇందల్వాయి: తిర్మన్‌పల్లి జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం చదువులో ప్రతిభ కనబర్చిన పదో తరగతి పలువురు విద్యార్థులకు శుక్రవారం బయోస్టార్ట్ కంపెనీ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్స్ పంపిణీ చేశారు. సెల్స్ మేనేజర్ కృష్ణారెడ్డి, లక్ష్మీనరసయ్య, గంగాధర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీఎంను విమర్శించేస్థాయి బాజిరెడ్డి జగన్‌కు లేదు



డిచ్‌పల్లి: సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి ధర్పల్లి మాజీ జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్‌కు లేదని డిచ్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. నెల రోజుల్లో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. డిచ్‌పల్లి సొసైటీ చైర్మన్ రాంచందర్‌గౌడ్, మాజీ ఎంపీపీలు కంచెట్టి గంగాధర్, చిన్నోల్ల నర్సయ్య, మాజీ వైస్ఎంపీపీ సాయిలు, నాయకులు షాదుల్లా, పెద్దోళ్ల శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, రాజు, కిషన్ పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లను పంపిణీ చేయాలి



ధర్పల్లి: మండల కేంద్రంలో పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే అర్హులకు పంపిణీ చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. సదరు ఇళ్లను శుక్రవారం ఆయన పరిశీలించి, మాట్లాడారు. పూర్తయిన ఇళ్లను గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పంపిణీ చేయకుండా జాప్యం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా చిత్తశుద్ధితో అర్హులకు పంపిణీ చేయాలని కోరారు. నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ బైక్ యాత్ర ప్రారంభం



నిజామాబాద్అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్స్ మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎస్ఎఫ్ఐ నాయకులు నగరంలో బైక్ యాత్ర ప్రారంభించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వ హాస్టల్స్‌లో మెస్ చార్జీలను కాంగ్రెస్ ప్రభుత్వం పెంచాలన్నారు. జీజీ కళాశాల అభివృద్ధికి రూ.200 కోట్లు రూపాయలు కేటాయించాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ.. హాస్టల్లలో కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. ఈ నెల 27న కలెక్టరేట్ ముట్టడి ఉంటుందని వెల్లడించారు. జిల్లా అధ్యక్షురాలు దీపిక, నాయకులు దినేష్, రాజు, వినీత్, కార్తీక్, జిషాన్ పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి



నిజామాబాద్అర్బన్: ప్రభుత్వ ఉపాధ్యాయులకు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీపీటీఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్ అన్నారు. ఈమేరకు శుక్రవారం శంకర్ భవన్ పాఠశాలలో విరామ సమయంలో ఉపాధ్యా యులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి మల్లేశం, లింబయ్య, గోపి దామోదర్, రాములు, గంగాధర్, శ్రీహరి రావు, రజిని, స్వర్ణలత, రాజేంద్రప్రసాద్, రాజ య్య, శ్రీనివాసరాజు, మాధవి, శ్రీలక్ష్మి, గంగాకిషన్, శాంతాబాయి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి మండలకేంద్రంలో..



ధర్పల్లి: మండలకేంద్రంలో శుక్రవారం కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత విధానాన్ని కొనసాగించాలని ఉపాధ్యాయులు కోరుతూ, తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంకట్ రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, సత్యనారాయణ ప్రసన్నకుమార్, స్నేహలత, శ్రీనివాస్, రవిరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ధన్‌పాల్



సుభాష్‌నగర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వర స్వామి వారిని శుక్రవారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యానారాయణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని భగవంతుడిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే రైతన్నలకు రూ.2లక్షల రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో నెరవేర్చేలా పార్టీ నాయకులు, సీఎంకు బుద్ధి ప్రసాదించాలని స్వామిని వేడుకున్నట్లు ధన్‌పాల్ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు మణిమాల, ప్రణయ్ తదితరులు ఉన్నారు.

నేడు ఎంపీ అర్వింద్‌కు సన్మాన సభ



సుభాష్‌నగర్: బంజారాల ఆరాధ్య గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని పార్లమెంట్‌లో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన ఎంపీ అర్వింద్ ధర్మపురికి శనివారం సన్మాన సభ ఏర్పాటుచేసినట్లు బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిలోజీ నాయక్ తెలిపారు. నగరంలోని సుభాష్‌నగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని 22 కోట్ల బంజారాల ఆశయాలను పార్లమెంట్‌లో వివరించిన ఎంపీ అర్వింద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా బంజారా సోదరుల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం అమ్మనగర్ కాలనీలోగల ఎస్ఆర్‌కే ఫంక్షన్ హాల్లో సన్మాన సభ ఉంటుందని పేర్కొన్నారు. నాయకులు డాక్టర్ రమేష్ నాయక్ మాలావత్, హరిచంద్ కెతావత్, బాలు నాయక్ లాకావత్, పవార్ సోను ప్రకాశ్, శ్రీనివాస్ బానోత్, తదితరులు పాల్గొన్నారు.

మహిళ జర్నలిస్టులపై దాడి సరికాదు

నిజామాబాద్అర్బన్: సీఎం సొంత గ్రామంలో మహిళ జర్నలిస్టులు సరిత, విజయరెడ్డిలపై కాంగ్రెస్ నేతలు భౌతిక దాడి చేయడం సరికాదని నిజామాబాద్ బీఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షుడు దాదన్నగారి మధుసూదన్ అన్నారు. ఈమేరకు ఒక ప్రకటనలో ఘటనను ఖండించారు. రైతు రుణమాఫీ వివరాల సేకరణకు వెళ్లిన మహిళ జర్నలిస్టులపై దాడి కాంగ్రెస్ పార్టీ రాక్షసత్వానికి నిదర్శనమన్నారు.

కొనసాగుతున్న ఎల్ఆర్ఎస్ సర్వే

రుద్రూర్: భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సర్వే కొనసాగుతోంది. కోటగిరి, పోతంగల్ మండలాల్లో శుక్రవారం ఎంపీడీవో చందర్ పర్యటించి క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించారు. దరఖాస్తుల ద్వారా వివరాలు సేకరించారు. ఉమ్మడి కోటగిరి మండలంలో 277 దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు 18 దరఖాస్తులు పరిష్కారమయినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

నేటి చిత్రం.. కుక్కల బెడద


గాయత్రినగర్‌లో గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు

నగరంలోని గాయత్రినగర్‌లో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఎప్పుడు మీద పడి కరుస్తాయోనని స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల బెడదను నివారించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్–నిజామాబాద్

ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం


రాంపూర్ హైస్కూల్‌లో ఇస్రో అక్షరాల ఆకారంలో కూర్చున్న విద్యార్థులు


సిరికొండలో ఇస్రో చిత్రాల ప్రదర్శన


ధర్పల్లిలో..

డిచ్‌పల్లి/సిరికొండ/ధర్పల్లి/నిజామాబాద్అర్బన్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు పాఠశాలల్లో విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్, ఉపన్యాసం, వ్యాసరచన వంటి పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఇస్రో విజయాలపై అవగాహన కల్పించారు. డిచ్‌పల్లి మండలం రాంపూర్ హైస్కూల్‌లో విద్యార్థులు ఇస్రో ఆకారంలో కూర్చుని ఇస్రో విజయ చిహ్నాన్ని ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ధర్పల్లిలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాల అంతరిక్ష రాకెట్ మోడల్స్‌ను తయారుచేసి ప్రదర్శించారు. నగరంలోని సెయింట్ జేవియర్స్ పాఠశాలలో విద్యార్థులు అంతరిక్షానికి సంబంధించిన ప్రాజెక్టులు తయారు చేశారు. నిషిత ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఈ–స్పేస్ ల్యాబ్‌ను ప్రారంభించినట్లు పాఠశాల డైరెక్టర్ రాజు తెలిపారు. వినూత్నమైన భవిష్యత్ విద్యను అందించాలనే లక్ష్యంతో జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ల్యాబ్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. స్కూల్ డైరెక్టర్ పూజా నిఖిల్, ప్రిన్సిపల్ రవీందర్‌గౌడ్ ఉన్నారు.



నగరంలో నమూనా రాకెట్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థులు


నిశిత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్పేస్ ల్యాబ్‌ను విద్యార్థులకు వివరిస్తున్న ఉపాధ్యాయులు

ఆర్థిక సాయం అందజేత



నిజామాబాద్అర్బన్: నగరంలో ఇటీవల అన న్య అనే బాలిక డ్రెయినేజీలో పడి మృతిచెందింది. బాధిత కుటుంబానికి శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామంటూ భరోసా ఇచ్చారు. నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సిర్ప రాజు, సుజిత్ సింగ్ ఠాకూర్, సూదాం రవిచందర్, సత్యప్రకాష్, మురళి, విక్రమ్‌గౌడ్, జగత్‌రెడ్డి పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,100	వెండి (కిలో)	88,900
22 క్యారెట్స్	68,357	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	35	50
బెండకాయ	15	30	పచ్చిమిర్చి	20	40
జీరకాయ	30	60	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
జిర్నుకాయ	50	70	గోబిగడ్డ	35	50
కాకరకాయ	40	60	గోబిపువ్వు	35	50
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	50	80	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	35	50
పుదీనా	70	90	చిక్కుడుకాయ	35	50
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఆయ్ (తెలుగు) - 10.20, 4.20, 10.30 తంగలాన్ (తెలుగు) 1.20, 7.20
స్క్రీన్-2	డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.25, 10.20, స్త్రీట్-2 (హిందీ) - 1.30, కమిటీ కుర్రోళ్లు (తెలుగు)-4.30 మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం - 7.30
స్క్రీన్-3	స్త్రీట్-2 (హిందీ) - 10.20, 10.20, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.20, డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 4.20, డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) 7.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	స్త్రీట్-2 (హిందీ) -10.00, 4.30, 10.50, కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 1.15, 7.45
స్క్రీన్-2	ఏలియన్ రోములస్ (తెలుగు) - 10.15, ఆయ్ - 1.00, తంగలాన్ - 4.05, స్త్రీట్ -2 (హిందీ) - 7.25, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం - 10.40
స్క్రీన్-3	డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.20, 4.40, 10.30, స్త్రీట్-2 (హిందీ) - 1.25, ఏలియన్ రోములస్ (ఇంగ్లీష్) - 7.45
స్క్రీన్ -4	వెడింగ్ డైరీస్ (తెలుగు)-10.55, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.35, 7.40, రేవు (తెలుగు)-4.45, ఇంద్ర (తెలుగు) - 10.50
దేవి	తంగలాన్ (తెలుగు)
నటరాజ్	కమిటీ కుర్రోళ్లు (తెలుగు)
విజయ్	మిస్టర్ బచ్చన్ (తెలుగు)
లలితామహల్	డబుల్‌ఇస్మార్ట్ (తెలుగు)

రుణమాఫీపై ఆందోళన చెందవద్దు



మోపాల్: రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని తహసీల్దార్ రామేశ్వర్, ఏఓ సౌమ్య తెలపారు. మండలంలోని కంజర్ రైతు వేదికలో క్లస్టర్ పరిధిలోని రైతులకు శుక్రవారం వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రూ.2లక్షలకుపైన ఉన్న రైతులు దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేదని, వారికి మాఫీ విషయంలో రెండు, మూడు రోజుల్లో స్పష్టత వస్తుందన్నారు. రూ.2లక్షల్లోపు ఉండి మాఫీ కాని వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హులైన వారందరికీ రుణమాఫీ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఎవరూ ఆందోళన చెందొద్దని పేర్కొన్నారు. ఏఈఓ శరత్‌చంద్ర, రైతులు పాల్గొన్నారు.